విజ్ఞాన గ్రంధమాల ఆరవప్రచురణ.

తాటికొండ, గేయమాలిక.



గ్రంధకర్త:
అడ్లూరి అయోధ్యారామకవి.

ప్రతులు 500

శ్రీరంగ ఆర్టుప్రెస్‌నందు ముద్రింపఁబడెను.
స్టేషన్ రోడ్, వరంగల్.

పార్థివ జ్యేష్ఠము.

1945.

(వెల 0-10-0)

యీపుస్తక ముద్రణమునకై సాయముచేసిన దాతలు.

మహారాజపోషకులు.

1. డాక్టర్ గురిజాల పట్టాభిరామయ్యా. వరదన్నపేట.
2. తాండ్ర వెంకట రామనర్సయ్యగారు వకీలు. ఇల్లెంద.
3. యస్. చంద్రయ్య అండు బ్రదర్సు వరంగల్.

రాజపోషకులు.

1. ఒద్దిరాజు రాజేశ్వరరావుగారు వకీలు. వరంగల్.
2. ,, వేంకటరంగారావుగారు దేశముఖ్. ,,
3. ,, రాంరంగారావుగారు ,, ,,
4. ఇనిగాల రంగారెడ్డిగారు. ఛాగల్.
5. మాధవరావుగారు. పంథిని.
6. రంగారావుగారు. ,,
7. రామకోటేశ్వరరావుగారు వకీలు, హన్మకొండ.
8. కేశిరెడ్డి పాపిరెడ్డి. వెంకటాద్రిపేట.
9. శ్రీమాన్. రామాచార్యులు. తాటికొండ.

పోషకులు.

ఛాగల్.

1. మాంధారపు రాజమౌళి. 2. కుందూరు లక్ష్మారెడ్డి
3. మాధవరపు వీరయ్య.

వరంగల్.

4. జె. లక్ష్మినారాయణ వకీలు. 5. యం. నాగభూషణం.
6. వేముల శేషయ్య. 7. యం సోమయ్య. 8. పి. యస్. దాస్.
9. పసులాది లక్ష్మినారాయణ. 10. మహమ్మద్ గౌసు మొహియొద్దీన్
11. వనిశెట్టి నర్సయ్య; ఘనపురం. 12 గుడిమళ్ల రాజారాం.
కరీమాబాద్,

అంకితము.

ఆంధ్రపితామహ

శ్రీమాడపాటి హనుమంతరావుగారి

షష్టిపూర్తికి

వందనపూర్వకముగా

విజ్ఞప్తి.

శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి కిన్నెరసాని పాటలు చదివినతరువాత కలిగిన ఒకానొక ఆవేశము యీ తాటాకిగొండ. ఎన్నోరోజులనుండి నాహృదయంలో చిత్రింపబడి మొదలు పద్యరూపంగా వెలసింది. కాని తదుపరిదీనినే పాటలుగావ్రాస్తే బాగుండునని తోచింది నాయీ ప్రయత్నం ఎంతవరకు ఫలించిందో తెలియదు,

గ్రంథమాలనుండి ఆరవకుసుమంగా శ్రీ పెండ్యాల శేషగిరిరావుగారి శ్రావణి రావలసియుండెను. కాని శ్రావణి శ్రావణములోనే వెలువడునట మాగ్రంథమాల చందాదారులు చూపు ఆదరాభిమానములకు కృతజ్ఞతలు. ఎనిమిదవ కుసుమము వివిధ రచయితల రచనలతో వచ్చుచున్నది. ఎదిరి చూడుడు. ఈగేయమాలికలోని గేయములు సామాన్యముగా అన్నియును ట్యూనింగ్సు (Tunings) సెట్ ఐనవే.

ఇట్లు,

అడ్లూరి—

పండితాభిప్రాయములు.

ఒక్కొక్క స్థలమున కొక్కొక్క పురాణగాథ జనశ్రుతి యందను శ్రుతముగ వచ్చుట పుణ్యభూమియగు మన భారతావనిని ప్రాయికము. ఇవి సత్యమూలకములో అమూలకములో నిర్ణయించుట కంతగ నాధారములుండవుగాని ఈ గాథల కను గుణములగు చిహ్నములు పెద్దలనుండి యెఱిగికొనిన పిన్నలు మనకు జూపుచుండుట అనుభవసిద్ధము. మఱియు నీగాథలు తత్తత్ప్రాంత ప్రజానీక జీవితమున అంతర్వ్యాపినులై కాలపరిచ్ఛేద్యములు గాకుండ నిలచి యున్నవి. భారతీయులయందు భారతీయత మఱుగుపడ నంతవఱకు ఈగాథలు అవినాశులుగ నుండగలవని ఘంటాపథముగ జెప్పవచ్చును. ఇట్టి స్థల పురాణ గాథలలో నొక్కటి. ప్రస్తుత గ్రంథ ప్రతిపాద్యమగు "తాటి కొండ" ఘట్టము,

ఒకకొండ దానిచుట్టును తాళవృక్ష సందోహము చెంత పచ్చీసు పట్టా (చదరంగము)వలె గ్రామము. ఇవీ రంగ స్థల మున నేటికిని చెక్కు చెదరక పరిదృశ్యమానములగు చిహ్నములు రంగస్థలమున రామ వనవాస ఘట్ట మొకటి ప్రదర్శింపబడినది.

నగరాజు తాళవృక్ష శష్పబృందముతో రామునకు, సీతాలక్ష్మణానుగతునకు, వనచారి ఆతిథ్యమొసగి ధన్యుడైనాడు. ఇందు కొఱకే కాబోలు అతడు "ఋషిపుంగవుని బోలి నిల్చె" "నగపుత్రి దెలిపినభాతి". సీతమ్మ రామునకు అచ్చట విడియుటకు సిపారసు చేసెను. కావుననే నగరాజు "కృషి తపస్సులును సిద్ధించె".

వినోదమునకై సీతారాములు పచ్చీసు నాడిరి. నాలు గాటలలో సీత ఓడిపోయియు భర్తవిజయమునకు పరమానంద భరితయైనది. సీత విజయమర్థింపమికిని, తనవిజయమునకై యామె యానందింపుటకును రాముడు అబ్బురపడినాడు మఱు నాటియాట తానోడినాడు. పరమసాధ్వి సీతకు భర్త అపజయము అమంగళము ఆమె రోదించినది.

ఊసుబోకయు గాదు
ఆసక్తితో గాదు
మీసరితనమున గా
యాసంబు దీర్చుచు
మిము మోదపఱుపగా నేనాడితిగా...

ఆటలాడుటగాని
పాటపాడుటగాని
సీటుగా తన భర్త
నే మోదపఱచుటకు
నుపయోగపఱచుకొను సాధ్వీమణుల్
ఉత్తమస్త్రీలందు రుర్వీజనుల్.

సెబాస్! ఇదిగదా పరమ పవిత్రమైన భారతనారీ హృదయము!

ఈ తాటికొండ గాథయేగాక రచయితలు శ్రీ అయోధ్య రామయ్యగారు ఈగ్రంథమున తమవివిధ ఖండకావ్యములను గేయమాలిక యను శీర్షిక క్రింద పొందు పఱచినారు. తాటికొండ యందేమి, యితర ఖండికల యందేమి వీరి గేయములు పలురాగములలో పలు వరుసలలో ప్రవిమల మనోహర

ముగ నడచినవి. గేయ రచనమున వీరు అందె వేసిన చేయి యనుట సహజోక్తి మాత్రము. వీరిమాటల్లు సూటిగా హృదయములోని భావనా పరంపరలకు ప్రస్పందనము గలిగించును.

"నేనే వేణువు
నై నీ పెదవిని
చిలుకుగాన సుధ
చేకొన వలదా?"

"నాకృషి రా మీగానం..
నాకృషి రా మీ వేషం..
నాకేరా మీ మోసం?"

"నిన్ను మఱచిన యట్టి
కన్నకొడుకుల బిల్చి
ఆశీర్వదింపవే ఓతల్లీ!"

ఇట్లు ఉదాహరింప నారంభించినచో వీరికవిత్వమంతయు ఎత్తి వ్రాయవలసియే వచ్చును. పద ప్రయోగము లందలి తొటుకులను పాటింపని రసికావతంసులకు వీరి కావ్యములు అమృతమయములని మా అభిప్రాయము.

శ్రీ అయోధ్యరామయ్యగారింకను ఏతాదృశ రసమయ కావ్యసృష్టిని అభంగుర దీక్షతో సాగించుటకు పరమేశ్వరుడెల్ల విధముల తోడ్పడుగాక!

సికింద్రాబాద్ 9-7-45. } శ్రీనివాస సోదరులు శతావధానులు.



శ్రీ, అడ్లూరి అయోధ్యారామకవి వ్రాసిన 'తాటికొండ' అను కావ్యమును చూచితిని. ఈపొత్తములో మరికొన్ని గేయములును కలవు. 'తాటికొండ' యను కావ్యము సీతా రాముల లీలా విశ్లేష వర్ణనము తాటికొండ వారికి చేసిన పరిచర్యా విశ్లేషము. సీతా పాతివ్రత్య గుణచిహ్నము. కవి భావుకుడు. జాతీయవాది. తాటికొండ రసవేశలముగా నున్నది. గేయములలో లచ్చిమొర బాగుగా నున్నది, పల్లెటూరి సమృద్ధి సుఖజీవనము బస్త్రీల పై మెఱుపులు దాని కమాయకులు వోవా పడుట చక్కగా నిరూపింప బడినది.

ఇవి గేయములు కొన్నిచోట్ల దీర్ఘములుగా కొన్ని చోట్ల హ్రస్వములుగా జేసికొన్నగాని పాట కుదురనట్లున్నది. వృత్తః ఇది వినర్గాంతముగానే చదువ వలయునట్లున్నది. శిష్య బృందములో శిష్యగురువుగా వలసియున్నది. గేయములో నీతి కథకలు లేకుండ వ్రాసిన బాగుండును. కవి రసప్రధానముగా వ్రాయగలవాడని మాత్రము చెప్పగలను.

బెజవాడ.
12-7-45

విశ్వనాథ సత్యనారాయణ:



ఓం

వనవాసము.



౧

శ్రీరామ చంద్రుడు
సీతామహాసాధ్వి
సౌమిత్రి లక్ష్మణునితోడఁ...

౨

కైకవరముల చేత
కాననమ్మునకేగ
తాపసుల వేషములఁదాల్చి...

౩

సత్య ధర్మాది సం
స్థాపనంబునకయ్యి
మాతా పితృలనైన బాసీ...

౪

సరయూనదిఁ దాటి
సద్భక్తవరుడైన
గుహునకుఁ ముక్తిచేకూర్చి...

౫

భరతునకు అమితమగు
భక్తిచేరాగ తన
పాదుకలనిచ్చి పంపించీ...

పాటికొండ.

౬

పుణ్యాశ్రమముల సం
పూజ్యత్రివేణీ సు
సంగమస్థలములఁ దాటి...

౭

సుమనోహరంబైన
సుందర దృశ్యాల
గమియించు చుండఁగా వనులఁ...

౮

దండకారణ్యంబు
దండిదగుచు భరత
ఖండమందున కీర్తి గాంచే...

౯

అవనమ్మునుదాటు
చనువణువు ధన్యమా
పట్టుజేయుచు బోవునంతా.

౧౦

యీపుణ్యకథకు మూ
లాధారమైనట్టి
ఒక్కచోటును చేరరంతా...



నగరాజు.

నగమొక్కటావనా
తరవీధుల్గ రాజ
నాథమోయను భాతి
నక్కశలచేదోంది

ఋషిపుంగవుని బోలినిల్చె
ఆకొండ
కృషి, తపస్సులనుసిద్ధించే

చుట్టునూకాశ వృ
క్ష వంక్తి నిలుచుండ
టక్కసెలయేరు అ
ప్రకటించేపాడ

కమనీయమగు దృశ్యమందూ
ఆకొండ
కనులగన్పట్టు నుపనందూ!

అతాటి వృక్ష శ్రే
ణ్యబృందములకోడ
తపతపోబలకన్య
దానురాలేగాగ

నాలుగవ ఆశ్రమం బందూ
ఆకొండ
వర్తించు కనులకా వనందూ

కాటికొండ.

వేమారు వేమారు
వేచియున్నట్టి ము
గ్ధాయత స్త్రీమనో
ధవుని గాంచినపగిది

వంత సస్వాంతమెయునిల్చె!
ఆకొండ
వంతమందున మహిం గెల్చె!

ఇంతింత యనరాని
సంతోషముప్పొంగ
ఏమిసేయుటకు బు
ద్ధిఁదోపగాలేక

నిశ్చేష్టుడై అట్లేనిల్చె
ఆకొండ
నిశ్చింతుడై నట్లుదోచె

"ఓ రామ! ఓ రామ!
నీకొరకై నేను
కాచియున్నానురా
వేచియున్నానురా

కరుణింపరా వేగ" యనుచూ
ఆకొండ
కడుభక్తితోడ ప్రార్థించూ

నాహృదయ సీమ నె
న్నాళ్ళుమండిరొ యిమ్ము
ధ్యానించు సన్నింక
దయజూడరే యంచు

వేడుకొను చుండెనో యనగా
ఆకొండ
వేవిధమ్ములను గన్పడగా

సీతమ్మ నీకైన
నాతల్లి జెప్పవే
విని యాతిథ్యంబు
స్వీకరింపు మటంచు

వేడుకొను చుండెనో యనగా
ఆకొండ
వేవిధంబులను గన్పడగా

శిష్యకోటియు దాను
సేవింప నాశింప
శిలయేను గూడ త
త్సేవ కువ్విళులూర

భక్తవరుడే యంచు దోప
ఆకొండ
ముక్తి కష్టండంచు దోప

భర్తతో నాసధ్వి
బహుబనమ్ముల నగవు

తాటకాకాండ.

టార్తి దెల్పిన భాతి
మునియె రామునితోడ
యింపు గొల్పెడి వచోల పంక్తి
అఖండ
కీల ముక్తి వచ్చెనను పగిదిన్.

నివాసము.

హిమగిరీంద్రము నేం మించుచు
నీనగం బొప్పారు చున్నది
సృష్టి కర్త విచిత్ర ప్రతిభను
జూపుచున్నాదీ... ప్రకృతి
శోభ పూర్ణముగా...యిటన..
[illegible]చు చున్నాది...
అణువణువున ధన్యమానటు
లను నానదృబను నీగిరీంద్రము
గనికరింపక పోవ న్యాయమె
కలుషమతి యైన నా...రాతిని
కరుణ గనలేవా...భక్తుడు
కినుక బూ
యీ యటవిదానెంత కాలము
నుండి మన దర్శనమునకై
వేచి యుండెనో వేవిధమ్ముల

విమల భక్తుండై... ఈతని
వీక్షి పోదగునా... సిద్ధా...
న్నము విడందగునా...

అనినీ యూసాఖ్వని గనక: కా
దనగ లేక; సతీ ముదంబునె
తన సుఖదంబని తలచి రాముడు
యనియె భూజాతక... గనుగొని
యూపతి మన మం...దున మో
దంబు గ్రందు కొనక...

మానలక్ష్మి తమహాసు పృశ్యము
నే సకళ హృదయుండు వీనుచు
బాసి పోవును పరమ భక్తా
గ్రేసరుడై యగుటక... మావగ
వాన మెచ్చెనిక... నేను
నాన పడుచు టక...

అంత వారా యద్రిరాజ హృ
దంతరాళము గంతులేయ కృ
పాంతరంగుని దయకు దానెం
తెంతో ముదమందే... ధర్మం
తంతకప్పొంగే... చెట్లును
వింతగా నూగే...



తాటికొండ

షోడశోపచారములు.

జటమున్న చెట్లన్ని
ఆ వాహానంబివ్వ
వివిధ శిలలన్నియును
మెట్లు మెట్లై నిల్వ

రమణీయ మయినా
రహదారి గాగా
ఎక్కరా కొండపైకి

శిలా వేదిక నొకటి
స్నిగ్ధపది జూపింప
జానకీ రాములా
సీనులై యుండగా

ఆతిథ్యమిచ్చె
ఆకొండ తేమా
ఆయాసముగ దీర్చుచూ.

మా రాముడ్నే తెంచె
మూదాపు కేయుంచు
చిన్న వాగులు కాల్వ
లన్నిటిని తోడుకొని

తాటికొండ

అటు జేర చేరి
అవి శక్తి కొలది
అర్ఘ్య పాద్యములు లిచ్చుచూ

పంచా మృతమ్ములను
నించు మధుగాత్రోత్రం
జాము నా సెలయేరు
పొంగి పొంగిపొర్లి

నిర్మలంబైనా
నీరు నొసగెనా
స్నానమొనర్చ సమయమునా

ఆకొండమున దేవు
పసుపుగా వల్లెయని
ధవళ కాషాయ పీ
తాంబరంబుల నివ్వ

పత్ర పుష్పములు గా
నింపె నాకొండా
[illegible]

సెలయేటిలో నుండి
శిష్యుడొక్కడు మంచి
గంధంపు చెక్కదే
గా బూసె గిరిరాజు;

తాటికొండ

కుంకుమార్చ జల్లే
కుల దేవుడంతా
వే పుష్పముల తోడుగ

అగరు గుగ్గులును శి
ష్యబృంద మర్పింప
అంతరంగము వెల్గు
ఆజ్య దీపము తోడ;

వేనామములతో
విమల భావముతో
పుష్పార్చనా ధూపముల్

ధన ఫలమ్ములను నై
వేద్యమ్ముగా నివ్వ
నారగించగ క
ర్పూర పూగీఫలా

లర్పింప గోనిరీ
యా దేవ వరులూ
ప్రీతితో తాంబూలము


మణిముత్తెములను ద
క్షిణగా సమర్పింప
ఇనుడంత హారతిని
ప్రాక్వీధి వెలిగింప

తాటికొండ

వేద ధ్వనులతో
నాదబ్రహ్మమునగా
సెలయేరు మంత్రపుష్పమిడగా.

ప్రకృతి చామరము వృ
క్షపు పక్షులే వీవ
శ్రావ్యముగ సెలయేరు
దివ్యగీతిని పాడ

ఆత్మ వందనముగా
అర్పించె గిరియున్
హర్షములు మిన్నుముట్టగా.



ఊటికొండ.

చదరంగము. [పచ్చీసు]

-○卐○-

రాజ్య భోగాలన్ని
రద్దు జేసెడి సేవ

జేయు ఆకొండ భక్తి
హాయి నిన్ సానురక్తిన్
దంపతుల్
బాయ లేరైరి భక్తున్

మూన్నాళ్ళు యీరీతి
ముచ్చటగ గడచింది

బాల్యమున దా సఖులతో
కళ్యాణ గీతాలతో
చదరంగ
కాలక్షేపము బుచ్చుతూ.

ఆడినా పాడినా
ఆటలూ పాటలూ

అకస్మాత్తుగ జ్ఞప్తిరా
నాదేవి తాగిసెనూ
చదరంర [పచ్చీసు]
యీాకృతిని యీా కొండపై

తాటికొండ

నాస్సి రాముతోడ
“రాకఫా!”యని బిల్చి
ఆడనారంభించనూ:
ఆటరాముడె గెల్చెనూ!
ఐననూ
ఆమె సంతోషించెనూ!

మూర్నాడు గూడనా
నూతనగే తానోడి
ధవుని మోదము బరచియూ
తనమనోనాథు విజయుం
గాంచుచూ
తన్మోదము బంచుకొనియూ.

నాలుగాటలనాడి
నకా సీతవిజయుంబు
వర్ధింపదీవిచిత్రం
బర్ధమేమిరాయొ తెల్పక
రాముండు
బన్నె పన్నాగమొందుగ.

మునునాటయాటలో
జెరుగనీయక సీత

నాటికొండం.

కే విజయమానట్లుగా
గావించు చున్నుండగా
నాసాద్వి
కనులనీరుల్ గ్రుమ్మగా.

ఏరీతి నేరీతి
శ్రీరాముడోదునా

తన్నుజయలక్ష్మి వరియిం
పన్న దేవచ్చునట్లుగ్
గాంచంగ
తన్నుదా నమ్మకుండెన్.

వైవిధ్య ప్రయత్నాల
గావించినన్ తనకు

నాటనోట మిరాదోకో
అడినట్లాడకుండన్
రాముండు
అనుమానమందు నేమో.

విజయ ప్రాప్తనము యె
విధి వచ్చుచుండెనో

వివిధయుక్తుల డంచినన్
వేమారుపై పొంగుచున్
దుఃఖంబు
రామాత్రిమాగకుండెన్

శ్రీరాముడాటవిన్
ంది సీతాదేవి

గారామునన్ జూచుచూ
"గాంచితివి, జయము"నంచు
ఆ దేవి
గాంచి ముఖకళగ్రహించుచూ.

ఆమాటవినగ సీ
తామాత శూలాహ

తాత్మమైనట్లు దలచీ
"హానాథ"యని శోకవా
రధియై చే
ల్యాలి కట్టదెగినట్లుగా

రాముని భుజముపై
మోముంచి రోదించి

"విజయంబు నాకుగాదీ
విజయంబు నాకేలనో
మీకే ఈ
విజయమనియనుడి"యనియో


"వల్లెయని వల్కినీ
యుల్లంబుయింతగా

తాటకాంబ,

శోకించు కారణంబేమి!
నీకేల చింతసంబేమి!
చెప్పవే
రాకేందు సమముఖీ

అనసూయ ... దేవి
ముని ... ... రాము

కనుగొనుచు కనుపాపములన్
... కొంగుతో ...
వింత వింత
తను గాల్చువాడు ...లందురే



సీత దుఃఖము.



ఆటలాడుటె గాని
పాటబాడుటె గాని
నీటుగా తనభర్త
నేమోద పరచుటకె

నుపయోగ పరచుకొను సాధ్వీమణుల్
యుత్తమ స్త్రీలందుర్వీ జనుల్.

తననాథు నోడించి
తాను గాంచెడి విజయ
మును నేమి సేయుదురు
భూములేలగ గలరె!

అనిశంబు భర్తకు జయంబు గూర్చుచుఁ
అపజయమ్మును సాధ్వి యాశించుఁ.

ఊసు పోకయుగాదు
యాసక్తితోగాదు
మీ సంతసమున కా
యాసంబు దీర్చుచూ

మిము మోద పరుపగానే నాడితిఁ
మీ విజయసిద్ధికే నేనాడితిఁ.

తాటికొండ.

అనుచు సీతాదేవి
కనుబాష్పములు వీడ
అవి కొండపై ప్రాలి
యట నిల్వగా లేక
పాతాళ భూమికే ప్రవహించే
పలుగుంటలై యటుం గనిపించే.

ఆసతల్లి దుఃఖంబు
తా సహించపగ లేక
తనహృదయమందు
రంధ్రాలు పడ్డట్లుగా
గొండపై పిసపిస్న గుంటలాయెన్
కుమారు యాంవేదనల్ గాసబడునల్.

ఆదుఃఖ వారి సెల
యేటం గలసిన దేమొ?
భరియింప లేకుండ
పరువులెత్తుచు నుండె
తూలుచూ దొర్లుచూ పడిపోవ్వా
కాలుజారిన కన్నె గరిపోవ్వా.

లాలించి ప్రేమతో
జాలిగా గాంచుచూ
యీలాటి సతియే; ల
భించినందుల కెంతో

ధన్యనని యనుకొనియె తా రాముడూ
"అన్యులేసాటి?" తన కని రాముడూ.

వారించుచూ కంటి
బాష్పాలు తూడ్చుతూ:
పొంగి వచ్చెడి ప్రేమ
పూరితంబగు మధుర

వాక్కులంమన నిట్టులనె రాముడూ
వారిజాననతోడ నామారుడా.

ప్రతిమాటలోన నీ
వైద్యోడ పోవుచూ
సతతంబు ముదముగా
సంచరించుట చూచి

దీని భావము తెల్యగా గోరి
దీని కర్థము గాంచ నోరూరి

చిన్న నాటకమాడి
నిన్నుం బరీక్షించి
సన్నదగు నీలేత
హృదయంబు నొప్పించి

ఇపుడు పశ్చాత్తాప మందుచుంటి
ఇపుడు భావము దెల్సి గుందుచుంటి.

ప్రియు వాక్కులను విని
ప్రీతి నొందినమీాద

తాటికొండ

రయమునఁ జిరునవ్వు
రాసాగె ముఖముపై
వాన వెలసినమీఁద వచ్చు వన్నెలలా
వీణాశ్రుతుల్ సరియైన యట్లుఁ.



వీడుకోలు.



తెలతెల్ల వారంగ
తొలికోడి కూయంగ
కిలకిల ధ్వనితోడ
కీర శారిక లన్ని
పలుకుచుండా
మేలు
కొలుపుచుండా.

యూనమైరా సీత
రామలక్ష్మణులు, యా
జ్ఞాను వర్తన యనెడి
కాలచక్రము వోలె
జీవించు లే
యాత్రి
సేవించు లేం.

భా . బాయంగ లేని
. . చు కన్నియమ్మో లె
సార్వభౌముఁ బాయఁగ లేని
సత్యవతిని వోలె

లోలోన నే
యెంతో
శోధించుచూ.

ఏమి దుఃఖాన తా
లేక బాలాలంబు
శిష్యు నహీనంబు న
ప్రియు పిక్క మొగము లో

నిక్కుచ్చు
అక్కి
శోధించె!

రవి పీడుకోలుకా భ
రింపంగ లేక తా
శ్వేత వస్త్రము గప్పి
పోనగనింగియు బోరు

ముంచు నేడ్చె
కాలు
వలు బారగా!

విడి పోవాలన్న
విడలేక విడలేక

తాటికొండ.

జానకీదేవి హృ
ద్రూాన కలచినయట్లు

గాక సాధ్వీ
గాంచి
వేగ పనిహో!

విమల భక్తిబృంద
మీా రీతి గుండంగ
నిన్నటి మనగాథ
వియుగాథము దోఁచె

పోవ నగునా!
పిడి
పోవ నగునా?

ఈ కొండభక్తి సెల
యేరు వృక్షపంక్తి
చేసినా సేవలకు
కెందచేసిన ముక్తి

ఈగాథ యిట
అంత
రించు నేమో?

అఖిల భారతవర్ష
మానంద పడునట్లు
లీగాథ కొరయూప
మిద్దుమార్గము చూపి

ఆహారహాంబా ·
వాసి
వందింపుడీ!

చిన్న లేగనుపీడ
తీసుక్పు గోవువలె
పిసాప్రు బాయగ తేని
లేత బాలింతవలె

బాయలేశా
పీడ
మనసు లేశా.

ముగ్గురూ ఆ కొండ
ముల మొల్ల పో నతడు
వరమిచ్చి పోయినా
వాక్కులే నేటికిని

సాద్ప్రోక్తమై
గాధ
వేద్ప్రష్టి దే.

వ ర ము.

౧

యీకొండ సిలయెదు
యీ వృక్షముల పం క్తి
యెంతో ధన్యంబాటచే

కాటికొండ

౨

మనమిచట నివసించి
అనుపమానంబైన
మోదమున మూన్నాళ్ళు
ముచ్చటగ గడుపుమా
ఆడినా చదరంగమాటా
దానిచే
నిరువురకు జరిగినా మాట.

3

ముందు కలియుగ మందుబుట్టెడి
స్త్రీపురుషులకు చిత్తశుద్ధిని
కలుగజేయుచు దంపతుల వి
ద్యుక్త ధర్మంబా... చాటుచు
ముక్తిదాయకమై... యిల నం
పూజ్యమై యొప్పుగా.

౪

మనమాడు చదరంగ
మును జ్ఞప్తి కెలయించు
సుకృతిక గ్రామమొక
టై యిటుల బెంపొందు
దాని నామంబు
కాటికొండ యనగ
ధారుణి కీర్తి గనుచుండు.

౫

గుంటూరు జిల్లలో
నొక గ్రామమున బుట్టి

భక్తశ్రేష్ఠుడు కవియునై
బాడునీగాథ నంతటఁ
పాటలై
ప్రతియింటిలో వెల్గగా.

౬

ఆతండు నా పేర
ఖ్యాతిగాంచుచు ధరన్
కవిబృందమున కెల్ల
గారాబు తమ్ముఁడై

చేసినావు త్రోవ దనరి
చేయంగా
పరదారి ధర్మంబు తెలుగా
సిరా.

౭

గేయకావ్యము నొండు
వ్రాసియు నీ పిలయేరు
ప్రవహించి పరివహించి
కృష్ణానదిన్ గలయు

భక్తులకు బోధింపగ
యీచోట
మనరూపులుండు.

౮

అట నేడు చదరంగ
యాకృతిని నొకయూరు
"తాటికొండ" నంబవి
త్రంబగుచు విలసిల్లె

ప్రక్క నొక సెలయేరు ప్రవహింపగా
చుట్టు
నొక్క కొండను తాటిచెట్లుండగా:

శ్రీ తాటికొండ సీతారామార్పణమస్తు.

స మా ప్త ము.



గేయమాలిక.

ఆంధ్రజాతీయ గేయము.

జయ మహాంధ్రమాతా!

భారతి

జనస్నేహచరితా!

తుంగభద్ర గోదావరీ కృష్ణా
సంగతగీతము పాడు కిన్నెరల్
పొంగి పొరలు అనురాగవల్లి నీ
[illegible] పొరలి [illegible] కన్నులు ||జయ||

రాజమహేంద్రవి రాజవీధుల
విజయనగర దిగ్విజయ విధుల
గోలకొండ ఘనమౌ కోటల
ఓరుగల్లు రాజ్యాంకితని [illegible] ||జయ||

[illegible] రాజరాజ [illegible]
తుంగభద్ర [illegible]
[illegible] గణ్య [illegible]
[illegible] శుభ [illegible]

గేయమాలిక.

ఆదికవుల భారతమున వెలసియు
అల్లసాని జిగియందున మెరసియు
మొల్లకైతల ప్రఫుల్లత గాంచియు
పోతనచే పరిపూతవయితివహా ||జయ||

ఆరుకోట్ల వాస్తార విందముల
కంబమైన సరసాంబోనిధివిల
త్యాగరాజ గీతావళిచే ని
త్యంబు వందనములందు యమున్త్యవు ||జయ||

నదులనుండి కాలువలై పారును
రైతుచేత సస్యశ్యామలమయి
దాగియున్న ఘనసముచేత బీ
దలయూంకటికి సౌఖలహర్షింపుము ||జయ||

ప్రత్యేకపు స్వత్ప్రకాశ కీర్తిని
వైభవముగ పట్టాభిషిక్తవై
జాతిభాషలను చక్రాధిష్ఠాను
చాంధ్రవైభవము చాటింపగదే ||జయ||



వినతి.



మైమఱపింపగరా
రా! మాధవ!
మధురగాన మురళిగా
కోయిలపాటలు
హాయిగూర్చునే
[illegible] లక్ష్మీ
[illegible] దే
తుమ్మె[illegible]గానము
కమ్మగలేదే
యింపుగూర్పదేదీ నీ
మధురగానమురళిగా.

నేనే వేణువు
నై నీపెదవిన
[illegible]గానము[illegible]
చేకొనవలదా
కానన[illegible]
[illegible]లయాగ[illegible]
కనికరింపవా? దేవా నీ
మధురగానమురళిగా!

వలదు.



కూయకే! కూయకే! నీ
కూజితమును ఓ
కోయిలా! ॥కూయకే॥

ఆరిపోయిన ఆశాజ్యోతిని
తిరిగివెలుగు నందాకని కెప్పుడు ॥కూయకే॥

గడచినగాథల జ్ఞప్తికి దెచ్చుచు
నుడివెడ దేనిది శోకగీతిని ॥కూయకే॥

హేమంత ఋతువున హిమము నపోతిని
వసంతమే రాని సమయమందు ॥కూయకే॥

కాకులమూకలు కేకలు వేయగ
జలజలహిమబిందువులు రాల్చుచుండగ ॥కూయకే॥



లచ్చి మొర.



పల్లెటూరి అమాయిక హృదయము లచ్చి అంతే కాదు. పల్లెటూరి ధాన్యలక్ష్మి కూడా. తన కాపు రామయ్యను ప్రేమించింది. మనసారా బావా అని పిల్చుకొని ఆనందపడేది. ముందు పెళ్ళి చేసుకుందా మనుకుంది కాని ఒక పల్లెవాసి, రంగేళీగా షికార్లై వచ్చాడు. పాపం! మోసపోయింది. దాని ఫలితము కూడా పొందింది. తరువాత తరువాత పశ్చాత్తాప పడ్డది. ఇక ఏమంటోందో వినండి తన బావతో...

ఓ! రామయ్యా బావయ్యా
రారా నా మొర వినరా! ॥ఓ॥



ఓ బావా! ఓ బావా
నీ బానిస నైనా నాడు
నీతో ఆడిన నాడు
నీతో పాడిన నాడు

గేయమాలిక.

నిలచ్చిన [illegible]నవాడు
నీ [illegible]లో నున్న వాడు
ఎంతా మచ్చిక పడినా
అంటేరా అంటేరా! ॥౧॥

౨

[illegible]
[illegible]
[illegible]
[illegible]
మానపోతి మానపోతి
కానుక [illegible] పోతి
నిలచ్చిని.........అంటేరా...... ॥౨॥

నీ ఒళ్ళునుచూసి [illegible]
నీ గుడిసెల చూసి [illegible]
నీబట్టల నీచెప్పుల
డాబులేని తనము చూసి
నిన్నువిడిచి పారిప[illegible]
నే కానీ మానపోతి
నిలచ్చి......అంటేరా......॥౩॥

౪

నా [illegible] నీ మాటలను
[illegible] [illegible] [illegible]
రంటూ వాగుతు తోడుగా
కుంటూ [illegible] [illegible]
[illegible] నిన్ను [illegible]
అన్యాయము చేస్తారా
నిలచ్చి......అంతేరా...... ॥ని॥

౫

[illegible] [illegible] [illegible]
[illegible] [illegible]
వయము [illegible] శక్తి [illegible]
సాధుకార్య [illegible]
మానము [illegible] [illegible]
[illegible] [illegible]
నిలచ్చి......అంతేరా......॥ని॥

౬

పినవాడికి తెలిపితేను
[illegible] [illegible]
పాపం చేసిన దానికి
పరిహారం అయ్యిందిర.

నేయపూవిక

నీ పోలాలు నీ గుడిసెలు
నీ పువ్వుల నిను ప్రేమగ
మూసుకుంటు ఉంటున్నర
కాసుకోర నిలుచ్చిని
నిలుచ్చి......అంటేరా......నీ॥

౨

కోరికోరి కొనుక్కొంటి
కొర్విలో తల గోక్కొంటి
ముచ్చటల పడి ముచ్చటైన
నచ్చని నత్తుకే లేదుర
నీ విచ్చాడి సర్గ మీద
నేసూరిగ లేనే నేను
నిలుచ్చి...అంటేరా...నీ॥

౩

లచ్చిమిగోము లచ్చిమొదము
లచి నుంయు లక్ష్మి మూసు
మొన్న నిన్న లోన ఇంత
మూనాళ్ళ ముచ్చటాయు
ఇవ్వాడింక ఓల్యాకున్న
ఎవ్వాడు నను చూడలేవు
నిలుచ్చి...అంటేరా...నీ॥

ఆగమనము.



నాతల్లి కరుణించి
నాట్యమాడుచు వచ్చె
ఘల్లు ఘల్లు మనెడి
గజ్జెలందియలతో...

చిరకాల వాంఛితము
నా వేద సిద్ధము
ఎన్నో జన్మల తపము
ఇన్నాళ్ళకు సిద్ధించె

యినుడిపై యుదయమాయెనా
యీ సృష్టి పులకించెనా!

నాతల్లి...

ముత్యదారా కోట్ల
ముక్త హారావళి
కమృత ధారలు చిప్పి
అమరులను గావింప

దైత్యులఁ బరిమార్చియూ
నిత్య మంగళ దాయిన్యై ...నాతల్లి...

కావ్యమై నా చేత
భవ్యమై విలసిల్లె
సవ్యమై ఎల్లపుడు
వర్తించు లోకాన,

ఆ దేవి నా మాతరా!
ఆమె హాంశవా తల్లిదిరా!.. నాతల్లి!



ఎప్పుడు !



మా దేశపు సౌభాగ్యమింత యిక
మరలి వచ్చు నెపుడో!
బాధలు
మాసిపోవు నెపుడో!
విలసిత వైభం
ధాలకు లో
పర దేశీయు
వ్యామోహము బడి

తల్లికి స్వతం
త్రత చేకూర్చిన
భారతీయుడికి
బాగుగ చెప్పరో... మా!

హిందూ ముస్లిం
లందరేకమై
భాయిభాయి యని
మెండుగ చెప్పరో

స్వాతంత్ర్య భారత్
జై జై యనియెడి
సినాదంబులిక
లేచి చెప్పరో... మా!!



నేను! నా దేశం!

నాదేరా యీ దేశం
నాకృషిరా మీ గానం...

నేను పండించేటి
నవధాన్యములె మీకు
ఆహారముగ నివ్వ
హాయిగా తింటారు

నాదేరా యీ దేశం
నాకృషిరా మీ వేషం

పత్తి పండించి మీ
బస్తాలు నింపితే
యంత్రాల మీద నీ
యించీ ధరిస్తారు

నాదేరా యీ దేశం
నాకేరా మీ మోసం

కట్ట బట్ట లేదు
పొట్ట కన్నము లేదు
నా కృషియె లేకున్న
లోకాలు పాడవును.

నా దేరా యీ దేశం!
నాదేరా యీ దేశం!

ప్రార్థన.



ఎన్నాళ్ళయ్యా సామి!
యీ బందిఖానా
చూడ చూడగ నాశ
లడుగంటు చున్నావి

వారాలు మాసాలు
వత్సరాలును శతా
బ్దాలు గడచిపోయె
దయజూడ వయితివి ॥ఎన్నా॥

భక్తితో సేవించితి
రక్తితో వేడితే
ముక్తి నిడగ పోగ
భక్తి శాకున్నంటివి ॥ఎన్నా॥

కఠిన శృంఖలాలు
కాళ్ళ బంధింపగా
కాట్లుబడ్డవియ్యుంక
కనికరింపగ దోయి

గేయమాలిక.

అఖిల లోకాలు నీ
యుపమానము మాట
ఇకలించు చుండెనే
నేమి సెప్పెదు సఖీ!

 చిలుకల్లె మధురముగ
 పలుకులన్ బలుకుచున
 పంజరంబున నుండ
 పాడెదవా ఓ దేవ!

పుత్రి లిద్దరికిని
పాలివ్వ బోవాలి
స్వాతంత్ర్యపు గోరు
వంక జేరాలింక



వ ర్త క ము.



వర్తకంబని యెత్తి
పన్ని మా సంపదల్
అపహరించి మమ్ము
అణగ ద్రొక్కి వేసి

మాకేమి తెలియునని
అన్నారూ, మేం
విన్నామూ, సాక్షు
లున్నారు.

చిన్న ప్రభువులు మీ
కోటలో కలుసుకొని
పెట్టరానట్టి యి
కట్టుబాట్లన్ని సృష్టి

పీల్చి పిప్పిగాచేయు
చున్నారూ, కను
చున్నాము, సాక్షు
లున్నారు.

అన్నదమ్ములందరు
ఎంతో ప్రేమగనుండ
ఇక వారి యూటలు
నిశ్చింతయే నమ్ముకొనుచు
భేదాల కల్పించి
యున్నారు, కను
గొన్నాము సాక్షు
లున్నారు.

గేయమాలిక

వడ్డీపై వడ్డీలు
చిక్కుపై చిక్కులూ
కల్పించి, కల్పించి
అల్లు కార్యంబటం

జనులోకబాధించు
చున్నారూ, కను,
చున్నామూ, సాక్షు
లున్నారు.

కోట్ల శ్రీమంతులై
కూటికే లేనిమా
బోటివారిని బాధ
పెట్టెడిది చాలదో!
నాటకంబాడించు
చున్నారూ, కను,
చున్నామూ, సాక్షు
లున్నారు.

బాధింపగా నల్లి!
వేధింప కాంటసుడి!
వంకల్లు దగిలించి
వకలంబు హాయింది

గోడపై బెట్టివారి
నున్నారూ, కను
గొన్నాము, సాక్షు
లున్నారు.

సర్వ హితుడై నట్టి
స్వాతంత్ర్య దీక్షితుడు
శాంతి సత్యాహింస
శస్త్ర ధారుని మాట

శిరసా వహింపగా
శిఖరిమే ధీరులయి
సర్వజనులు సమము
కట్టాలి.

అన్యాయమునే అణి
కట్టాలి.

జాతీయతకై నిల్వ
బెట్టాలి.



శేషము.



లోకాల హింసలకు
లొంగి పోయిన దేవి!
రోదించుటే మిగిలెనా!

*　　　*　　　*　　　*

ఆ బాల్యముల నాటి
ఆనందమును స్వార్థ
విలపించుటే మిగిలెనా!

*　　　*　　　*　　　*

నాటి వికటమ్ము నవ్వు
చేర్చారు తలరాత్రే
సర్వ నాశనమె మిగిలెనా!

*　　　*　　　*　　　*

కనుల విప్పినగాని
కారు మేఘాలన్ని
కదలకుండుటె మిగిలెనా!

*　　　*　　　*　　　*

రాహు కేతువు లొచ్చి
రవి చంద్రులను జూచి
కబళించుటే మిగిలెనా!

అంధకారము. ప్రళయ
మంతటను గ్రమ్మంగ
హాహా కారమె మిగిలెనూ!

* * * *

మూలమగు ఆ సతిని
ముట్టడించిన ప్రళయ
జ్వాల మిగుల మిగిలెనూ!

* * * *

కాని మా నిద్దురకు
కానంత భంగమును
కాకుండుట మిగిలెనూ!

స్వస్తి.

నిన్ను మరచినయట్టి
కన్న కొడుకుల బిల్చి
ఆశీర్వదింపవే ఓతల్లి!
ఆశలన్వెలిగింపు మోతల్లీ!
నాలుగూ వేదాల
నాదమున నిమిడున్న
సారమును చవిచూపుమో తల్లి!
సత్కీర్తి నందవే ఓతల్లి!


గేయమాలిక.

పచ్చ పచ్చని నీడు
ప్రకృతికి వన్నియల
దిద్దుకొని హసియింపుమో తల్లీ
తీర్పు మాకటి బాధలో తల్లీ!
మెడపైన బడ్డటి
బెల్లవుం గత్తిని
వజ్రాయుధము చేతనో తల్లీ
సాధింప జేయవే ఓ తల్లీ!

రాతిరంతయు దుఃఖ
రాగ మాలాపించు
సీయుమన్నున వీణనో తల్లీ!
భైరవిగ బాడింపుమో తల్లీ!
అఖిల లోకాలన్ని
ఆనందమున మంగ
భారతుల బాసగానో తల్లీ!
అమరవై వెల్లవే ఓ తల్లీ!



సమాప్తము.



తెలంగాణంలో ప్రసిద్ధిజెందిన పుస్తక విక్రయ కేంద్రము

జాతీయ పత్రికాల పరిచురణ మా ప్రత్యేకత.

సరస్వతీ గ్రంథమండలి నవలలు.
ఆంధ్ర గ్రంథమాల.
విజ్ఞాన గ్రంథమాల.
దేశకవితా మండలి.
సంస్కృత గ్రంథమండలి.
సారస్వత సేవా సమితి.
యువ కార్యాలయం
నవ్యసాహిత్య పరిషత్తు.
ఆంధ్ర సాహిత్య పరిషత్తు.
స్వర్ణలతా గ్రంథమాల.
జాతీయ యువజన సంఘము.
జాతీయ పక్షము.
చలం గ్రంథమండలి.
అణా గ్రంథమాల

<u>వారివి</u>

గోటేటి జోగిరాజుగారి వ్యవసాయశాస్త్రము.

మరియు ఇతర ఆర్థిక రాజకీయ వైజ్ఞానిక, వ్యవసాయిక, పారిశ్రామిక గ్రంథములు, విద్యార్థులకు వలయు పాఠ్యగ్రంథములు, కాపీలు. స్టేషనరీ సామానులు, మహారాష్ట్ర చరఖా సంఘ ఖద్దరు దొరుకును.

వివరములకు:-

భారతీయ సదనం ఖమ్మంమెట్టు, (నైజాం)

యీ పుస్తకములు దొరుకుచోట్లు.

1. భారతీ సదనం,

   ఖమ్మంమెట్టు. [నైజాం]

2. వెరైటీ ఏజన్సీస్.

   గవర్నర్ పేట బెజవాడ.

8 వేంకట్రామ అండ్ కో,

   బెజవాడ.

మరియు అన్ని బ్రాంచీలలోను దొరుకును.